بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ



# వారి స.అ.స. ధైర్యం ప్రజలకు తెలిపే ఉద్ధేశంతోనే ఉహద్ యుద్ధంలో వారు స.అ.స. ఒంటరిగా మిగిలిరి (హజ్రత్ మసీహ్ మౌఊద్ (అ))

## ఉహద్ యుద్ధ సందర్భమున సంభవించిన సంఘటనల ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 29.12.2023 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ۔ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ○ بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ○ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ○ الرَّحْمٰنِ الرَّحِيْمِ○ مٰلِكِ يَوْمِ الدِّيْنِ○ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ○ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ○ صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ○

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠానానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రవచించిరి.

నేడు కూడ ఉహద్ యుద్ధం గురించి మరికొన్ని వివరాలను ప్రస్తావింతును. పర్వత మార్గంను ఖాళీ చేసినందున అవిశ్వాసులు వెనుక నుండి దాడి చేసినందున యుద్ధ తీరు పూర్తిగా మారిపోయెనని ఇంతకు ముందు ప్రస్తావించబడెను. శత్రువు దాడి చాలా తీవ్రంగా ఉండెను. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు నిలకడ, సాహసం, ధైర్యం ఉదాహరణల గురించి ఇట్లు వ్రాయబడినది. యుద్ధం తీరు పూర్తిగా మారిపోయిన తర్వాత అనుచరులు ఎంతో నిస్సహాయ స్థితిలో ఉన్నందున తమను తాము అదుపు చేసుకోలేక చెల్లా చెదురైరి. ఇంతటి ఆందోళనలో తనకు నలు వైపుల శత్రువుల గుంపు ఉన్నను వారు స.అ.స. తమ చోట స్థిరంగా ఉండిరి. ఆందోళనలో అనుచరులను అటు ఇటు పారిపోతున్నట్లు చూసి ఓ ఫలానా! నా వైపు రా! ఓ ఫలానా! నా వైపు రా! నేను అల్లాహ్ ప్రవక్తను అని పిలుస్తుండిరి. అదే సమయంలో నలు వైపుల నుండి బాణాల దాడులు జరుగుతుండెను. ఒక కథనంలో ఇట్లు గలదు. వారు స.అ.స. గట్టిగా ఇట్లు పలుకుతుండిరి.

اَنَا النَّبِیُّ لَا کَذِبْ   أَنَا ابْنُ عَبْدِ الْمُطَّلِبْ   اَنَا ابْنُ الْعَوَاتِكْ

అనగా నేను నిజంగానే ప్రకవ్తను. ఇది అబద్ధం కాదు. నేను అబ్దుల్ ముత్తలిబ్ కుమారుణ్ణి, నేను ఆతికాల కుమారుణ్ణి.

ఈ మాటలను వారు స.అ.స. హునైన్ యుద్ధంలో ఇలా పలికారని కథనాలలో తెలుస్తుంది. కాని అవే మాటలను వారు స.అ.స. ఉహద్ యుద్ధంలో కూడ పలికి ఉండవచ్చును. అవాతిక్ అనేది బహువచనం. ఆతిక అనేది ఏక వచనం. ఆతిక నామము గల చాలా మహిళలు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నానమ్మలు, తాతమ్మలు ఉండిరి.

ఈ సంఘటన వివరాలను తెలుపుతు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) సీరత్ ఖాతమున్నబియ్యీన్ పుస్తకంలో ఇట్లు వ్రాశారు. అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ (రజి) సహచరులు ఇప్పుడు విజయం లభించిందని

చూసి వారు తమ నాయకుడు అబ్దుల్లాహ్ (రజి)తో ఇట్లనిరి. యుద్ధంలో పాల్గొనుటకు మాకు కూడ అనుమతివ్వండి. అబ్దుల్లాహ్ (రజి) వారిని నిలువరించెను. పూర్తిగా సంతృప్తి కలుగనంత వరకు పర్వత మార్గంను వీడకూడదని మాత్రమే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉద్ధశముండెనని అంటూ వారు క్రిందికి దిగి పోయిరి. ఖాలిద్ బిన్ వలీద్ పర్వత మార్గం వైపు ఖాళీ మైదానంను చూసి తమ అశ్వరోహణులను, ఇక్రమ బిన్ అబూజహల్ సైన్యంను వెంట తీసుకొని అబ్దుల్లాహ్ బిన్ జుబైర్ (రజి)ను మరియు వారి కొందరు సహచరులను క్షణాల్లోనే హతమార్చి ఇస్లామీ సైన్యం వెనుక నుండి అకస్మాత్తుగా దాడి చేశారు. ఒక ఎత్తైన చోట నిలబడి ఉన్న మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ దృశ్యం మొత్తంను తిలకిస్తుండిరి. వారు స.అ.స. ముస్లింలను పదే పదే పిలుస్తుండిరి. కాని అంతటి అల్లరిలో వారి స.అ.స. పిలుపు ఎవరికి వినబడలేదు.

ఈ అనుకోని దాడి వలన ముస్లింలు తీవ్ర ఆందోళనకు గురైరి. తుదకు ఈ ఆందోళనకర స్థితిలో పరస్పరం ఒకరు మరొకరిపై దాడి చేయడం మొదలు పెట్టిరి. తమ వారిని శత్రువులను వేర్వేరుగా గుర్తు పట్టలేక పోయిరి. హుజైఫ (రజి) తండ్రి యమాన్‌ను కూడ తెలియక హతమార్చిరి. తర్వాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లింల తరపున యమాన్‌కు నష్టపరిహారం చెల్లించదలచిరి. కాని నేను నా తండ్రి రక్తంను ముస్లింకు క్షమిస్తున్నానని తెలుపుతు నష్టపరిహారం తీసుకొనుటకు హుజైఫ (రజి) నిరాకరించిరి.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని (రజి) అన్నూర్ సూక్తి 64 విశ్లేషణలో ఇట్లు వివరించిరి. ఈ ప్రవక్త స.అ.స. ఆదేశంను వ్యతిరేకిస్తున్న వారు అల్లాహ్ తఆలా తరపున ఏదేని ఆపద సంభవించునని భయపడవలెను. ఇదే ఆదేశంను ఉహద్ యుద్ధంలో నిరాకరించినందున ఇస్లామీయ సైన్యంకు ఎంత నష్టం వాటిల్లిందో చూడండి. కొంత మంది వారి స.అ.స. ఒక ఆదేశంనకు విరుద్ధంగా వ్యవహరించి, వారి స.అ.స. ఆదేశానికి తమ వంతుగా వేరే భావం వెతకడం మొదలు పెట్టినందున అవిశ్వాసులపై విజయం తర్వాత ముస్లింలకు తాత్కాలిక అపజయం ఎదురయ్యెను.

గుండె ప్రసరణ ప్రకారం నాడి నడిచినట్లు వారు (రజి) హజ్రత్ ముహమ్మద్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెనుక నడిచినచో, హజ్రత్ ముహమ్మద్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశం కొరకు ప్రపంచం మొత్తం తమ ప్రాణాలను త్యాగం చేసినా అదొక నిరర్థక వస్తువని వారు (రజి) భావించినచో, వారు (రజి) స్వతహాగా బావార్థం ఆలోచించక ఆ పర్వత మార్గంను వీడనిచో శత్రువులకు తిరిగి మరల దాడి చేసే అవకాశం లభించేదే కాదు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులకు ఎలాంటి నష్టం కూడ కలిగేది కాదు. వీరు అవిధేయత వహించిన ఫలితంగా నష్టం కలిగించుకున్నారు. అల్ కౌసర్ అధ్యాయ విశ్లేషణలో కూడ హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఈ సంఘటనను వివరంగా ప్రస్తావించారు.

ఉహద్ యుద్ధం గురించి వివరిస్తు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్థిరత్వంను మిఖ్దాద్ బిన్ అమర్ (రజి) ఇట్లు తెలిపిరి. అల్లాహ్ ప్రమాణంగా! అన్యారాధకులు భీకర యుద్ధం చేస్తూ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను తీవ్రంగా గాయపర్చిరి. వినండి! వారి స.అ.స.ను సత్యంతో

పంపిన అల్లాహ్ ప్రమాణంగా! వారు స.అ.స. ఒక్క జానెడు కూడ వెనక్కి జరగలేదు. వారు స.అ.స. శత్రువులకు పోటీగా నిలబడిరి. మరొక కథనంలో ఇట్లు గలదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ చోట నిలకడగా ఉండిరి, శత్రువులను నేరుగా ఎదుర్కొనిరి, తమ విల్లుతో వారిపై బాణాలు విసురు తుండిరి. తుదకు బాణాలు ముగిసిపోయినవి. అప్పుడు ఆ విల్లును ఖతాదహ్ బిన్ నూ'మాన్ తీసుకొనిరి. అనంతరం ఆ విల్లు శాశ్వతంగా వారి వద్దనే ఉండిపోయెను.

నాఫి బిన్ జుబైర్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. ముహాజిర్లలో ఒక వ్యక్తిని ఇట్లనుతుండగా నేను విన్నాను. ఉహద్‌లో నలు వైపుల నుండి బాణాలు వస్తుండెను. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి మధ్యలో ఉండిరి. బాణాలన్నియు వారికి తగలకుండా దాటి పోతుండెను. అబ్దుల్లాహ్ బిన్ షహాబ్ జుహ్రీ (రజి) ఇట్లనిరి. వారికి మేము నష్టం కలిగించకుడా వారు స.అ.స. రక్షించబడిరి. అల్లాహ్ ప్రమాణంగా! వారిని హత్య చేయాలనే ఉద్దేశం, శపథంతో మేము నలుగురం మక్కా నుండి బయలు దేరితిమి. కాని మేము వారి వద్దకు చేరుకోలేక పోయాం.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలోని జీవితం చాలా విచిత్ర ఆదర్శంగా ఉండెను. ఒక రకంగా జీవితం మొత్తం ఇబ్బందులతోనే గడిపారు. ఉహద్ యుద్ధంలో వారు ఒంటరిగానే మిగిలి పోయిరి. అప్పుడు శత్రువుల మధ్య చిక్కుకొని కూడ నేను లేనని తమను తాము దాచుకోక ప్రకటన చేసిరి. తద్వారా ప్రజలకు తెలిసిపోయెను. ఉహద్ యుద్ధంలో వారు స.అ.స. ఒంటరిగా మిగిలిరి. వారి స.అ.స. ధైర్యం ప్రజలకు తెలియాలనే వివేకం ఇందులో ఉండెను. నేను అల్లాహ్ తఆలా ప్రవక్తనని వారు స.అ.స. పది వేల మందికి పోటీగా నిలబడిరి. ఇటువంటి ఆదర్శంను ప్రదర్శించు అవకాశం ఏ ప్రవక్తకు లభించలేదు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఉహద్‌లో మూడు వేల సంఖ్య ఉండెనని రచయితలు వ్రాసిరి. వారు (అ) రెండు యుద్ధాలను ప్రస్తావించి ఉండవచ్చును. అహ్జాబ్ యుద్ధంలో కూడ పది వేల సంఖ్య ఉండె ను. ఇంకా ఇతర సందర్భాలలో కూడ శత్రువుల సంఖ్య చాలా ఎక్కువగా ఉండెను. అవిశ్వాసులకు పోటీగా వారు స.అ.స. ఒంటరిగా నిలబడిరని వారి స.అ.స. ఆదర్శంను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిరూపిస్తుండిరి.

ఇంకా వారు (అ) ఇట్లనిరి. ఏ వస్తువులోనైనాన శక్తిని పూరించుటకు అల్లాహ్ తఆలా శక్తిమంతుడు. కావున తన చూపు శక్తిని తమ మాటలలో పూరించాడు. ఇదే మాటపై సందేశహరులు తమ ప్రాణాలను అర్పించారు. ఏదోక ప్రాపంచిక ప్రేమికుడు ఇలా చేయగలడా? ఈ మాట వల్లనే ఏ ప్రవక్త కూడ ఈ మైదానంలో అడుగు పెట్టి వెనక్కి జరగలేదు, ఎన్నడు ఏ ప్రవక్త మోసం చేయలేదు. అనగా చేసిన తమ ప్రకటనపై స్థిరంగా నిలుస్తారు.

ఉహద్ సంఘటన గురించి ప్రజలు ఇతర భావాలను తెలిపారు. కాని వాస్తవమేమనగా అప్పుడు దేవుని వైభవ శక్తి బహిర్గతమయ్యెను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తప్ప మరెవ్వరిలో దానిని భరించే శక్తి లేకుండెను. అందుకే అప్పుడు వారు స.అ.స. అక్కడే నిలబడిరి. కాని ఇతర అనుచరులు చెల్లాచెదురైరి.

ఆరోజు వారికి దేవునితో ఉన్నటువంటి విధేయత, వినమ్రత ఉదాహరణ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంలో మరెన్నడు కనిపించదు. అలాగే ఆరోజు వారి స.అ.స.కు అల్లాహ్ తఆలా సహాయ సహకారాలు అందిన విధానం మరెక్కడా కనిపించదు.

హుజూరె అన్వర్ ఖుత్బా చివరలో కొందరు మృతుల గురించి ప్రస్తావించారు.

అందరికంటే మొదట సుదీర్ఘ కాలం సేవలందించిన ముబల్లిఘె సిల్సిల డాక్టర్ జలాలుద్దీన్ షంస్ ఇంచార్జి టర్కిష్ డెస్క్ మృతి చెందినందున వారి సద్గుణాలను ప్రస్తావిస్తు ఇట్లనిరి. వారి జనాజ నిన్ననే చదివించాను. నేడు వారి సద్గుణాలను ప్రస్తావించదలచితిని. వీరు ప్రతిభావంతులు, సమర్థకులు, సాదాతనం, విశ్వసనీయ జీవిత సమర్పితులుగా ఉండిరి. జర్మనీ, ఇంగ్లాండ్‌లో సేవలందించు అనుగ్రహం వారికి లభించినది. 2002వ సం॥లో ఇద్దరు సహచరులతో కలిసి ప్రచారం చేసినందుకు నాలుగున్నర నెలలు ఖైదీలుగా ఉండే అనుగ్రహం కూడ వీరికి లభించినది.

ఇంకా ముగ్గురు మృతుల సద్గుణాలను ప్రస్తావించి వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి. వీరిలో గౌ॥ ముహమ్మద్ ఇబ్రాహీమ్ భాఖ్డీ గారి గురించి ఇట్లు ప్రస్తావించిరి. వారు 106 సంవత్సరాల వయసు పొందారు. చాలా ప్రేమించే, ఆదరించే వ్యక్తిగా ఉండిరి. నేను కూడ వారి శిష్యునిగా ఉంటిని. వారి కఠినత్వంలో సానుభూతి, సంస్కరణ ఉద్దేశముండేది.

అనంతరం ఘానా యూసుఫ్ ఇజారె గారి గురించి ప్రస్తావించిరి. విధేయులైన అహ్మదీ మిత్రులుగా ఉండిరి. జమాఅత్‌లోని అనేక పదవులను అలంకరించి సేవలందించు అనుగ్రహం పొందిరి.

ఇలాగే అల్‌హాజ్ ఉస్మాన్ బిన్ ఆదమ్ గారి గురించి ప్రస్తావించారు. మృతులు వసియ్యత్ చేశారు. ఎంతో వినమ్రులైన అహ్మదీగా ఉండిరి. హజ్ చేయు అనుగ్రహం కూడ పొందిరి. పవిత్ర ఖుర్‌ఆన్ ఫాన్టీ భాష అనువాదంలో కూడ వీరు కీలక పాత్ర పోషించారు.

మృతుల క్షమాపణ కొరకు దుఆ చేస్తూ వారి సంతానం కూడ వారి అడుగుజాడలలో నడుచుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! అని దుఆ చేసిరి.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ۔ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ
اَعْمَالِنَا۔ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ۔ وَنَشْهَدُ أَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ
وَرَسُوْلُهٗ۔ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰه! اِنَّ اللّٰهَ يَأْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ
وَالْبَغْيِ۔ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ۔ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Telugu Desk)*